ముందుకు సా..గని పనులు

రోడ్డు నిర్మాణానికి బీఆర్‌ఎస్ హయాంలో శంకుస్థాపన
నేటికీ పూర్తికాని పనులు.. ఇబ్బంది పడుతున్న ప్రజలు

బేగంపేట, జూలై 13 (ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో సీసీ రోడ్డుకు నిధులు మంజూరయ్యాయి. అప్పటి నేతలు శంకుస్థాపన కూడా చేశారు. అయినా, నేటికీ పనులు పూర్తికాలేదు. దీంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రోడ్డు వేయండి అని అధికారులను కలిసి వినతిపత్రాలు సమర్పిస్తున్నా వినేవారే కరువయ్యారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బేగంపేట డివిజన్‌లోని ప్రకాశ్‌నగర్ ఎక్స్‌టెన్షన్ నుంచి జీవనజ్యోతి నాలా పక్కన మయూరిమార్గ్‌లోనికి రహదారి ఉంది. నాలా పక్కన సుమారు 280 మీటర్ల పొడవు గల ఈ మట్టి రోడ్డు పూర్తిగా గుంతలు పడి అధ్వానంగా మారింది. ప్రకాశ్‌నగర్, ప్రకాశ్‌నగర్ ఎక్స్‌టెన్షన్, ఎన్‌బీటీనగర్, వికార్‌నగర్, పాటిగడ్డకు చెందిన వారు మయూరి మార్గ్, అల్లంతోటబాయి, చికోటిగార్డెన్‌కు వెళ్లాలంటే ఈ రహదారి నుంచి రాకపోకలు సాగిస్తుంటారు. ఒక వైపు నాలా, మరోవైపు ఇళ్లు ఉండడంతో ఇక్కడ సీసీ రోడ్డు నిర్మించాలని రెండు ప్రాంతాల వారు నాలుగేళ్లుగా డిమాండ్ చేస్తున్నారు. శాసనసభ ఎన్నికలకు ముందు ఈ రోడ్డు నిర్మాణం కోసం రూ.26లక్షల నిధులు మంజూరవడంతో 2023 సెప్టెంబరులో అప్పటి, ప్రస్తుత కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శంకుస్థాపన చేశారు. దీంతో ఇక ఈ రోడ్డుకు మంచి రోజులు వచ్చాయని ఈ ప్రాంతవాసులు అనుకున్నారు. రోడ్డు పనులు చేపట్టే లోగానే ఎన్నికలు రావడంతో పనులు నిలిచిపోయాయి. నిధులు మంజూరు చేసిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రోడ్డు నిర్మాణానికి గ్రహణం పట్టింది.

ఎఫ్‌టీఎల్ సాకుగా చూపి..

కొన్ని నెలల క్రితం హైడ్రా, జీహెచ్‌ఎంసీ అధికారులు ఈ ప్రాంతంలో పర్యటించారు. రోడ్డు నిర్మాణం గురించి స్థానికులు వారికి వివరించారు. ఈ ప్రాంతం ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వస్తుందని అప్పట్లో అధికారులు వారికి చెప్పారు. ఇది ఎఫ్‌టీఎల్ పరిధిలోకి రాదని 2008లో నీటి పారుదల శాఖ అధికారులు ఇచ్చిన లేఖను స్థానికులు హైడ్రా, జీహెచ్‌ఎంసీ అధికారులకు చూపించారు. అయినా, రోడ్డు నిర్మాణంపై అధికారులు శ్రద్ధ చూపకపోవడంతో రెండు ప్రాంతాల వాసులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డును నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.


ప్రకాశ్‌నగర్ ఎక్స్‌టెన్షన్‌లో అధ్వానంగా మట్టి రోడ్డు


చెత్త డంపింగ్ యార్డుగా రహదారి

నిధులు ఉన్నా రోడ్డు వేయడం లేదు..



ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మట్టి రోడ్డు స్థానంలో సీసీ రోడ్డు నిర్మాణం కోసం రూ.26 లక్షల నిధులు మంజూరు చేయించి పనులను గుత్తేదారుకు అప్పగించారు. ప్రభుత్వం మారగానే పనులు నిలిచిపోయాయి. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో మంజూరైన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంటుంది. ఇప్పటికైనా వెంటనే ఇక్కడ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టాలి.

- సురేష్ యాదవ్, బేగంపేట

చెత్త డంపింగ్ యార్డుగా..



రోడ్డు నిర్మాణం కోసం 4 సంవత్సరాలుగా వినతులు ఇస్తున్నాం. నిధులు మంజూరైనా రోడ్డు వేయడంలో అధికారులు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. గుంతలు పడిన మట్టి రోడ్డు అధ్వానంగా మారింది. వర్షం పడితే బురదమయంగా మారడంతో ఇటు వైపు వెళ్లే అవకాశం ఉండదు. వెంటనే రోడ్డు ను నిర్మించాలి.

- బాలకృష్ణ, ప్రకాశ్‌నగర్ ఎక్స్‌టెన్షన్



సీసీ రోడ్డు నిర్మాణం కోసం 2023లో వేసిన శిలాఫలకం

ప్రధాన రహదారుల్లో గుంతలు

● ఇబ్బంది పడుతున్న వాహనదారులు

కృష్ణానగర్ నుంచి ఇందిరానగర్ వెళ్లే ప్రధాన రహదారిలో 100 మీటర్ల పొడవులో మూడు పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. అలాగే, యూసుఫ్‌గూడ చెక్‌పోస్టు నుంచి రహ్మత్‌నగర్ వెళ్లే రహదారి మూల మలుపులో కొన్ని నెలల క్రితం మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా గుంతను తవ్వి వదిలేశారు. దీంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి గుంతలను పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు.

యూసుఫ్‌గూడ, జూలై 13 (ఆంధ్రజ్యోతి)


కృష్ణానగర్ ప్రధాన రహదారిలో ఏర్పడ్డ గుంత


యూసుఫ్‌గూడ మూలమలుపులో మ్యాన్‌హోల్ గుంత

బీసీ డిక్లరేషన్‌పై సంబరాలు


సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

యూసుఫ్‌గూడ, జూలై 13 (ఆంధ్రజ్యోతి): ప్రజా ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లకు ఆమోదం తెలపడంతో కాంగ్రెస్ నాయకులు గుర్రం మురళీగౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీకృష్ణానగర్‌లో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికసంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నూటికి 90 సీట్లు గెలుచుకుంటుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కొండపల్లి రమేష్, వినోద్, మహ్మద్ గౌస్, మహ్మద్ ఖాదర్, వెంకట్, చంద్రమౌళి పాల్గొన్నారు.


కంటి పరీక్ష చేస్తున్న సిబ్బంది

ఉచిత కంటి వైద్య శిబిరం

పంజాగుట్ట, జూలై 13 (ఆంధ్రజ్యోతి): సమైక్య భారతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమాజిగూడ మ్యాక్స్ విజన్ కంటి ఆస్పత్రి సహకారంతో ఆదివారం తుమ్మలబస్తీలోని సమైక్య భవన్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐ బి.రమణ ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి కంటి శస్త్రచికిత్సలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.రాజేంద్ర కుమార్, అసోసియేషన్ అధ్యక్షుడు కె.నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సత్తార్, టి.యాదగిరి, బి.జ్ఞానేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.


వెంగళరావునగర్ కాలనీ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ పత్రాన్ని డాక్టర్ పీవీ రవిశేఖర్‌రెడ్డికి అందజేస్తున్న ఏసీపీ ప్రదీప్‌కుమార్‌రెడ్డి

కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాలు కీలకం

పంజాగుట్ట, జూలై 13 (ఆంధ్రజ్యోతి): కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాలు కీలకమని నగర పోలీస్ కమిషనర్ కార్యాలయం ఏసీపీ డి.వి.ప్రదీప్ కుమార్‌రెడ్డి అన్నారు. వెంగళరావునగర్ కాలనీ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం ఆదివారం కాలనీలోని ఏ-టైప్ పార్క్ వద్ద జరిగింది. కాలనీ సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అసోసియేషన్ చైర్మన్, ముఖ్య సలహాదారు డాక్టర్ పీవీ రవిశేఖర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.అధ్యక్షుడిగా ఎం.రంగారావు, ఉపాధ్యక్షుడిగా డాక్టర్ టి.వరహాల రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జి.సారంగరావు, సంయుక్త కార్యదర్శిగా ఎస్.జయచంద్రవాసు, కోశాధికారిగా ఐ.లక్ష్మీకాంతరావు, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ప్రదీప్ కుమార్, రామయ్య, కుటుంబరావు, నాగరాజును ప్రకటించారు. కార్యక్రమంలో కాలనీ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలకృష్ణ, సాయి, తదితరులు పాల్గొన్నారు.



దివంగత ఎమ్మెల్యే పేరు లేకుండా ఏర్పాటు చేసిన శిలాఫలకం

దివంగత నేతకు అవమానం

● ప్రొటోకాల్ పాటించని అధికారులు
● జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు ఫిర్యాదు చేయనున్న బీఆర్‌ఎస్ నాయకులు

బంజారాహిల్స్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి కార్యక్రమాల కోసం ఏర్పాటు చేసిన శిలాఫలకంలో దివంగత ఎమ్మెల్యే పేరు పెట్టకపోవడాన్ని బీఆర్‌ఎస్ నాయకులు తప్పుబట్టారు. యూసుఫ్‌గూడ డివిజన్ కమలాపురి కాలనీలో ఇటీవల సీసీ రోడ్డు పనులకు ముగ్గురు మంత్రులు శంకుస్థాపన చేశారు. శిలాఫలకంలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పేరు లేకపోవడంతో ప్రభుత్వ అధికారులు ప్రొటోకాల్ విస్మరించారని ఆయన సోదరుడు మాగంటి వజ్రనాథ్ ఆరోపించారు. హ్యాట్రిక్ ఎమ్మెల్యే అయిన తన సోదరుడి పేరు శాశ్వతంగా తొలగించేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. ఈ విషయాన్ని జీహెచ్‌ఎంసీ కమిషనర్‌తోపాటు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్టు చెప్పారు.

మహిళా పీజీ సెంటర్ ప్రారంభం

బేగంపేట, జూలై 13 (ఆంధ్రజ్యోతి): బి.ఆర్. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో బేగంపేటలో పీజీ సెంటర్‌ను యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఎల్.వి.కె.రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు కేవలం విద్యకు సంబంధించిన బోధన అందించిన యూనివర్సిటీ నేటి నుంచి ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులకు వివిధ సంస్థల సహకారంతో ఉపాధి అవకాశాలపై శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఎస్ఎస్‌బీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్ని రీజినల్ సెంటర్స్‌లో లాగానే బేగంపేట మహిళా సెంటర్‌లో కూడా పీజీ సెంటర్‌ను ప్రారంభించడం సంతోషకరమన్నారు. కో-ఆర్డినేటర్ రామాచారి మాట్లాడుతూ 2025-26కు గాను బేగంపేట సెంటర్‌లో డిగ్రీ, పీజీ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, అదేవిధంగా ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు కూడా ఆగస్టు 13లోపు అడ్మిషన్ ఫీజు చెల్లించాలని సూచించారు.



మహిళా పీజీ సెంటర్ ప్రారంభోత్సవంలో రిజిస్ట్రార్ ఎల్.వి.కె.రెడ్డి తదితరులు

బస్తీబాటలో అధికారులు

● ప్రతీ బుధవారం విద్యుత్ శాఖ ప్రత్యేక కార్యక్రమం ● సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వాట్సాప్ గ్రూపులు

హైదరాబాద్ సిటీ, జూలై 13 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలందించేందుకు దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ కాలనీ సంఘాలు, గేటెడ్ కమ్యూనిటీలతో పాటు బస్తీ ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాల నిర్వహణకు శ్రీకారం చుట్టింది. మెట్రో, రంగారెడ్డి, మేడ్చల్ పరిధిలోని పది సర్కిళ్లలో 65 లక్షల గృహ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వర్షాకాలంలో తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, కొన్ని ప్రాంతాల్లో సర్వీస్ వైర్ సమస్యల కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోతున్నట్టు దక్షిణ డిస్కం నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. ఈ సమస్యను అధిగమించేందుకు టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ ఆదేశాలతో ప్రతీ బుధవారం డీఈ, ఏడీఈ, ఏఈ, లైన్‌మన్లు, లైన్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది కాలనీల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నారు. విద్యుత్ మరమ్మతుల సమాచారం, ఇతర సమస్యల పరిష్కారానికి కాలనీ, అపార్ట్‌మెంట్ల కమ్యూనిటీలతో ప్రత్యేక వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేస్తూ కాలనీ సంఘాల ప్రతినిధులతో భాగస్వామ్యమవుతున్నారు. టీజీఎస్పీడీసీఎల్ అధికారులు, సిబ్బంది ఫోన్ నంబర్లతో ఏర్పాటు చేసిన స్టిక్కర్లను ఆవిష్కరిస్తున్నారు. ఇంటింటికీ ఈ స్టిక్కర్లు అందేలా అధికారులు చర్యలు చేపట్టారు. గచ్చిబౌలి, కొండాపూర్, చార్మినార్, హైదరాబాద్ సెంట్రల్, హబ్సిగూడతో గ్రేటర్‌పరిధిలోని అన్ని ప్రాంతాల్లో దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఆ ప్రాంతానికి సంబంధించిన విద్యుత్ అధికారుల మొబైల్ ఫోన్ నంబర్లతో కూడిన స్టిక్కర్లు ఏర్పాటు చేస్తుంది. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా కొత్త సబ్‌స్టేషన్లు, విద్యుత్ లైన్ల వ్యవస్థను విస్తరించడంతో పాటు వినియోగదారులకు మెరుగైన సేవలందించే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ తెలిపారు. టీజీఎస్పీడీసీఎల్ యాప్ సేవలు విస్తరించి ఎలాంటి ఫిర్యాదులొచ్చినా వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామని ఆయన తెలిపారు.


రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోషియేషన్ల సభ్యులతో అధికారులు, సిబ్బంది ఫోన్ నంబర్ల ప్రత్యేక స్టిక్కర్లను ఆవిష్కరిస్తున్న డీఈ రమేష్ చంద్ర(ఫైల్)

శ్రీనివాసుడికి తిరునక్షత్ర పూజలు

భెల్‌కాలనీ, జూలై 13 (ఆంధ్రజ్యోతి): శ్రీనివాసుని తిరునక్షత్రం సందర్భంగా ఆదివారం బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిత్యపూజలతో పాటు విశేష అభిషేకాలు జరిగాయి. స్వామివారి జన్మనక్షత్రం సందర్భంగా దేవాలయ గర్భాలయంలో సంప్రోక్షణ, స్వామివారి మూల విగ్రహానికి విశేష ఫలపంచామృతాభిషేకం, పుష్పార్చన, సహస్రనామార్చనలు, శ్రీ హోమం వైభవంగా నిర్వహించారు. స్వామివారి మహామండపంలో సుగంధపుష్పాలతో అలంకరించిన పీఠంపై ఉత్సవమూర్తులను సుందరంగా అలంకరించి శ్రీనివాసుని దివ్యకల్యాణ మహోత్సవం కనులపండువగా నిర్వహించారు. దేవాలయ ప్రధాన అర్చకుడు కృష్ణమాచార్యులు, శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన కల్యాణ మహోత్సవంలో కార్మికులు, అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.


సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహాకాళీ అమ్మవారి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేశ్, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్, బేగంపేట కాంగ్రెస్ నేత విశాల్ సుదాం

● బేగంపేట, జూలై 13 (ఆంధ్రజ్యోతి)


బస్తీవాసులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న నర్సింగరావు

బోనాలను శాంతియుతంగా జరుపుకోవాలి

బంజారాహిల్స్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): బోనాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఫిలింనగర్ 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి నర్సింగ్‌రావు అన్నారు. ఈనెల 20న జరిగే బోనాల వేడుకలను పురస్కరించుకొని గౌతంనగర్ కమ్యూనిటీహాల్‌లో ఆదివారం వివిధ బస్తీలవాసులు, ఆలయ నిర్వాహకులతో ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ ఈనెల 20న ఫిలింనగర్‌లో మొదలయ్యే బోనాలు శ్రావణమాసం వరకు కొనసాగుతాయని తెలిపారు. ఆలయాల వద్ద సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. సమావేశంలో ఆకుల రాజు. కాటూరి రమేశ్, ఎల్లయ్య, ఘని, పద్మ, ధనమ్మ, శ్యామ్, శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ టికెట్ స్థానికులకే ఇవ్వాలి

బోరబండ, జూలై 13 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ శాసనసభ స్థానానికి త్వరలో ఉప ఎన్నిక జరగనుంది. కాంగ్రెస్ పార్టీ తరఫున స్థానికులకే అవకాశం కల్పించాలని ఆ పార్టీ సికింద్రాబాద్ జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షుడు ఎం.డి.మొహిసిన్ ఖురేషి కోరారు. రహ్మత్‌నగర్‌లో ఆదివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం సమావేశంలో ఆయన మాట్లాడారు. మైనారిటీలు అధికంగా ఉన్న ఈ నియోజకవర్గం నుంచి మైనారిటీ వర్గానికి చెందిన వ్యక్తికి పోటీ చేసే అవకాశం కల్పిస్తే మరింత ప్రయోజనం ఉంటుందని తెలిపారు. అభ్యర్థిగా అధిష్ఠానం ఎవరిని నిర్ణయించినా పార్టీ కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేసి విజయానికి కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మన్సూర్ బాబుఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో నియోజకవర్గ మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.


కళాకారుల సాంస్కృతిక ప్రదర్శన

శిల్పారామంలో ఆచార్య అభివందనం

మాదాపూర్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్ లోని శిల్పారామంలో ఆదివారం గురుపూజోత్సవం సందర్భంగా ఆచార్య అభివందన కార్యక్రమంలో పద్మభూషణ్ కీర్తిశేషులు డాక్టర్ వెంపటి చినసత్యంకి ప్రథమ పుత్రిక నాట్య కామేశ్వరి శిష్య బృందం పాల్గొన్నారు. జతిస్వరం, రామాయణ శబ్దం, భావయామి, కొలివైతివారంగా సాయి, ఎటువంటివాడే, తారంగం, పదవర్ణం, మోహన కళ్యాణి తిల్లాన అంశాలను కళ్యాణి, అక్షిత, కీర్తన, శ్రీయ, సౌమ్య, అనన్య, జాస్మిత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. ఆచార్యులు వెంపటి చినసత్యం నృత్యాభివందన సమర్పించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పంజాగుట్ట, జూలై 13 (ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏడీఈ జి.గోపీ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు 11కేవీ పోలీస్ లైన్స్, ప్లీజెంట్ వ్యాలీ, కళింగ ఫంక్షన్‌హాల్ ఫీడర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లోనూ, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 11 కేవీ గాయత్రిహిల్స్, బంజారాహిల్స్ వీఎల్‌సీసీ ఫీడర్ల పరిధిలోని ప్రాంతాల్లోనూ విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏడీఈ పేర్కొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీ.. ముగ్గురికి గాయాలు

యూసుఫ్‌గూడ, జూలై 13 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సు ఢీకొని ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. కూకట్‌పల్లికి చెందిన ప్రవీణ్ కుమార్ కుటుంబంతో పంజాగుట్ట నుంచి కూకట్‌పల్లికి వెళ్తున్నాడు మార్గమధ్యలో అమీర్‌పేటకు రాగానే వెనక నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు(ఏపీ11 జెడ్ 7092) ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో కిందపడ్డారు. రత్నమాల తలకు, ప్రవీణ్ కుమార్, 9నెలల కుమారుడికి గాయాలయ్యాయి. బాధితుడి తమ్ముడు శశికాంత్ ఆర్టీసీ డ్రైవర్‌పై పోలీసులకు ఫిర్యాదు చేశాడు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్ర వాహనం మాయం

యూసుఫ్‌గూడ, జూలై 13 (ఆంధ్రజ్యోతి): మెట్రో పార్కింగ్‌లో ఉన్న ద్విచక్ర వాహనం మాయమైన సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రహ్మత్‌నగర్‌కు చెందిన ఎం.జయకృష్ణ షూటింగ్‌కు వెళ్తూ అమీర్‌పేట మెట్రో పార్కింగ్‌లో తన ద్విచక్ర వాహనాన్ని పార్క్ చేశాడు. షూటింగ్ అయిన అనంతరం వచ్చి చూడగా వాహనం లేదు. దీంతో ఆదివారం మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేశారు.

నిమ్స్ మేలో లోన్‌మేళా రేపు

బోరబండ, జూలై 13 (ఆంధ్రజ్యోతి): యూసుఫ్‌గూడ ప్రాంతంలోని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ నిమ్స్‌మేలో 15న లోన్‌మేళా నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మేళా కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఎంఎస్ఎంఈ యజమానులు, అంకుర సంస్థలు, నైపుణ్యం గల యువత, పరిశ్రమలు స్థాపించాలనుకునే వారు, మహిళా పారిశ్రామికవేత్తలు, వ్యాపారం కోసం ఆర్థిక సహకారం కోరుకునే వారు మేళాలో పాల్గొనవచ్చు. ఆసక్తి గల అభ్యర్థులు సీవీ, ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్ట్ ఫొటోలతో రావాలి. పలు జాతీయ బ్యాంక్‌ల అధికారులతో సంప్రదించే అవకాశం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

కామాక్షి బ్రాహ్మణ సంఘం వార్షిక సమావేశం

హైదర్‌నగర్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట కామాక్షి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వార్షిక విస్తృతస్థాయి సమావేశాన్ని అభయాంజనేయస్వామి ఆలయంలో ఆదివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా కామాక్షి విద్యా పథకం 2025 సంవత్సరానికి ఉపకార వేతనాల దరఖాస్తుల పరిశీలన, ఆర్థిక వనరుల పంపిణీ వంటి అంశాలపై చర్చించారు. అనంతరం నిర్వహించిన అమెరికాకు చెందిన ప్రముఖ బాల కర్నాటక సంగీత నిపుణుడు అమోఘ సంకల్ప గాత్ర కచేరీ విశేషంగా ఆకట్టుకుంది. కార్తికేమ మృదంగం, వయోలిన్ రాజగోపాల్ సహకారం అందించారు. కార్యక్రమంలో జీఆర్‌కే మూర్తి, పార్వతి, సుధాకర్, వివేక్, రామారావు, భువనేశ్వరి, కల్యాణి, దుర్గాభవాని పాల్గొన్నారు.

కట్టమైసమ్మ బోనాల జాతర సమావేశమెప్పుడు?

● గుర్రం పవన్‌కుమార్‌గౌడ్

బౌద్ధనగర్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): చిలకలగూడ కట్టమైసమ్మ, పోచమ్మ ఆలయంలో ఈ నెల20న జరిగే బోనాల జాతరకు సంబంధించి సమావేశాన్ని ఎప్పుడు నిర్వహిస్తారని లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్ అధికారులను ప్రశ్నించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం బోనాలకు పదిహేను రోజుల ముందు గానే కట్టమైసమ్మ ఆలయంలో ఎమ్మెల్యేతో పాటు కార్పొరేటర్లు, జీహెచ్‌ఎంసీ, జలమండలి, విద్యుత్ శాఖ, వైద్యశాఖ తదితర విభాగాలతో అధికారులు సమావేశాన్ని నిర్వహిస్తారని గుర్తు చేశారు. బోనాల జాతరకు గడువు సమీపిస్తున్న సమీక్షా సమావేశాన్ని నిర్వహించకపోవడం బాధాకరమన్నారు. ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ ప్రత్యేక చొరవ తీసుకుని సమీక్షా సమావేశాన్ని నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

చిలకలగూడ ఆలయ ఉత్సవ కమిటీ గడువు పొడిగింపు..

చిలకలగూడ కట్టమైసమ్మ, పోచమ్మ ఆలయ ఉత్సవ కమిటీని మరో సంవత్సరం పాటు పొడిగిస్తూ దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఉత్వర్తులు జారీ చేశారు. ఈ మేరకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి సంతోష్‌కుమార్ మంత్రి ఉత్తర్వులను ఆలయ సభ్యులకు అందజేశారు. ఆలయ చైర్మన్‌గా కృష్ణ, సభ్యులుగా అమృత్, దేవేందర్‌యాదవ్ జగన్‌రెడ్డి, బండారి శ్రీనివాస్ తదితరులు కొనసాగుతారని అందులో పేర్కొన్నారు. 20వ జరిగే బోనాలకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న జంపన ప్రతాప్

శాకాంబరీ దేవిగా పోచమ్మ తల్లి

బోయినపల్లి, జూలై 13 (ఆంధ్రజ్యోతి): ఆషాఢ మాసం బోనాల జాతరలో భాగంగా న్యూబోయినపల్లి సంజీవయ్యనగర్ వీకర్ సెక్షన్‌లోని పోచమ్మ ఆలయంలో అమ్మవారు ఆదివారం శాకాంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ రకాల కూరగాయలతో విశేషంగా అలంకరించిన శాకాంబరీ దేవిని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బస్తీ అధ్యక్షుడు డీఎం అశోక్ కుమార్, యాదయ్య, వరప్రసాద్, కొండల్‌యాదవ్, పవన్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



బస్తీవాసులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న నర్సింగరావు

బోనాలను శాంతియుతంగా జరుపుకోవాలి

బంజారాహిల్స్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): బోనాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఫిలింనగర్ 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి నర్సింగ్‌రావు అన్నారు. ఈ నెల 20న జరిగే బోనాల వేడుకలను పురస్కరించుకొని గౌతంనగర్ కమ్యూనిటీహాల్‌లో ఆదివారం వివిధ బస్తీలవాసులు, ఆలయ నిర్వాహకులతో ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ ఈనెల 20న ఫిలింనగర్‌లో మొదలయ్యే బోనాలు శ్రావణ మాసం వరకు కొనసాగుతాయని తెలిపారు. ఆలయాల వద్ద సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. సమావేశంలో ఆకుల రాజు. కాటూరి రమేశ్, ఎల్లయ్య, ఘని, పద్మ, ధనమ్మ, శ్యామ్, శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ టికెట్ స్థానికులకే ఇవ్వాలి: ఖురేషి

బోరబండ, జూలై 13 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ శాసనసభ స్థానానికి త్వరలో ఉప ఎన్నిక జరగనుంది. కాంగ్రెస్ పార్టీ తరఫున స్థానికులకే అవకాశం కల్పించాలని ఆ పార్టీ సికింద్రాబాద్ జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షుడు ఎం.డి. మొహిసిన్ ఖురేషి కోరారు. రహ్మత్‌నగర్‌లో ఆదివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం సమావేశంలో ఆయన మాట్లాడారు. మైనారిటీలు అధికంగా ఉన్న ఈ నియోజకవర్గం నుంచి మైనారిటీ వర్గానికి చెందిన వ్యక్తికి పోటీ చేసే అవకాశం కల్పిస్తే మరింత ప్రయోజనం ఉంటుందని తెలిపారు. అభ్యర్థిగా అధిష్ఠానం ఎవరిని నిర్ణయించినా పార్టీ కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేసి విజయానికి కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మన్సూర్ బాబుఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో నియోజకవర్గ మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.



కళాకారుల సాంస్కృతిక ప్రదర్శన

శిల్పారామంలో ఆచార్య అభివందనం

మాదాపూర్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్ లోని శిల్పారామంలో ఆదివారం గురుపూజోత్సవం సందర్భంగా ఆచార్య అభివందన కార్యక్రమంలో పద్మభూషణ్ కీర్తిశేషులు డాక్టర్ వెంపటి చినసత్యంకి ప్రథమ పుత్రిక నాట్య కామేశ్వరి శిష్య బృందం పాల్గొన్నారు. జతిస్వరం, రామాయణ శబ్దం, భావయామి, కొలివైతివారంగా సాయి, ఎటువంటివాడే, తారంగం, పదవర్ణం, మోహన కళ్యాణి తిల్లాన అంశాలను కళ్యాణి, అక్షిత, కీర్తన, శ్రీయ, సౌమ్య, అనన్య, జాస్మిత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. ఆచార్యులు వెంపటి చినసత్యం నృత్యాభివందన సమర్పించారు.

ప్రజా సమస్యలపై సీపీఐ నిరంతర పోరు

ఉప్పల్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలపై కమ్యూనిస్టుల పోరు కొనసాగుతుందని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు దామోదర్ రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ మండలం, గాజుల రామారంలో ఆగస్టు 19వ నుంచి 22వ తేదీ వరకు నిర్వహించ తలపెట్టిన 4వ రాష్ట్ర మహాసభల విజయవంతానికై ఆదివారం చేపట్టిన బైక్ ర్యాలీ ము గింపు సందర్భంగా నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం మొదలుకొని నేటి వరకు ప్రజల సమస్యలు, కార్మికుల హక్కుల సాధనకు నిరంతర పోరాటం చేస్తున్నది కమ్యూనిస్టులే అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఎస్.శంకర్ రావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ధర్మేంద్ర, సీపీఐ ఉప్పల్ మండల కార్యదర్శి టి.సత్యప్రసాద్, కార్యవర్గ సభ్యులు, తదతరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దామోదర్‌రెడ్డి

బోనం.. భక్తజన సందోహం

వైభవంగా ఉజ్జయినీ మహాకాళి బోనాల జాతర

భక్తుల రాకతో కిటకిటలాడిన ఆలయ పరిసరాలు



ఉజ్జయినీ మహాకాళి ఆలయం వద్ద శివసత్తుల సందడి



భక్తులకు ప్రసాదం పంపిణీ చేస్తున్న ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత

సికింద్రాబాద్/ రాంగోపాల్‌పేట్/ చిలకలగూడ/ అడ్డగుట్ట/ రెజిమెంటల్‌బజార్/ మారేడుపల్లి జూలై 13 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళి జాతర ఆదివారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. బోనాల జాతర సందర్భంగా సికింద్రాబాద్‌లో ఎటు చూసినా భక్తజన కోలాహలమే కనిపించింది. దీంతో లష్కర్ పురవీధులన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. తెల్లవారుజాము నుంచే అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయానికి పోటెత్తారు. వేలాది మంది భక్తులు అమ్మవారికి బోనాలు, సాక, తొట్టెలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. బోనాల క్యూలైన్లతో పాటు వీఐపీ, సాధారణ భక్తుల కోసం ఏర్పాటు చేసిన క్యూలైన్లు కిటకిటలాడాయి. ఉజ్జయినీ మహాకాళి ఆలయంతో పాటు సోమసుందరం వీధిలోని శ్రీదేవి పోచమ్మ దేవాలయం, కళాసీగూడలోని ముత్యాలమ్మ దేవాలయం, ఆర్పీ రోడ్డులోని పెద్దమ్మ దేవాలయం, మెట్టుగూడలోని శ్రీమాత పోచమ్మ ఆలయం, మహాకాళి ఆలయం, రెండు కట్టల ముత్యాలమ్మ తదితర ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అమ్మా... బైలెల్లినాదో, జై మహాకాళి అనే పాటలకు నృత్యాలు చేస్తూ యువత భక్తిపారవశ్యంలో మునిగితేలారు. ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు ఆలయాలను సందర్శించి, అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. సోమవారం రంగం (భవిష్యవాణి), ఫలహార బండ్ల ఊరేగింపు తదితర కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. కాగా సికింద్రాబాద్‌లో జరిగిన మహాకాళి అమ్మవారి జాతరలో భక్తులకు ప్రసాదం అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చాయి. పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత, బొగ్గారపు దయానంద్ హాజరయ్యారు. అలాగే, వాసవీ క్లబ్ ఆధ్వర్యంలోనూ భక్తులకు అల్పాహారం పంపిణీ చేశారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నార్త్‌జోన్ డీసీపీ రష్మి పెరుమాళ్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.



బోనం ఎత్తుకున్న మహిళ



మెట్టుగూడ పోచమ్మ ఆలయం వద్ద బోనమెత్తుకున్న చిన్నారి



మోండా మార్కెట్ కార్పొరేటర్ కొంతం దీపికకు బోనం ఎత్తుతున్న ఎంపీ ఈటల రాజేందర్



భక్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్



ఉజ్జయినీ మహాకాళి అమ్మవారిని దర్శించుకున్న మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి



ఉజ్జయినీ మహాకాళి అమ్మవారిని దర్శించుకున్న రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్‌యాదవ్



ఉజ్జయినీ మహాకాళి అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలో నిల్చున్న మహిళలు



బోనాల జాతరలో పోతరాజుల విన్యాసాలు

బోనాల జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే

ఆషాఢ మాసం బోనాలను పురస్కరించుకుని సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళి, మోండా డివిజన్‌లోని గండిమైసమ్మ, డొక్కాలమ్మ, పోచమ్మ, ముత్యాలమ్మ, పీనుగుల మల్లన్న, జూలేశ్వరి, తుల్కంతమ్మ ఆలయాలతో పాటు గాంధీనగర్, దుర్గయ్య గార్డెన్ ముత్యాలమ్మ నల్ల పోచమ్మ ఆలయంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనం అందించారు. ఆయన వెంట టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్, కాంగ్రెస్ నాయకులు బాబురావు, గౌరి శంకర్, నందికంటి రవి, శ్రీను విశాల్ తదితరులు ఉన్నారు.



గాంధీనగర్‌లోని ముత్యాలమ్మ, పోచమ్మ ఆలయంలో ఎమ్మెల్యే శ్రీగణేశ్



మహిళ నెత్తిన బోనం పడిపోకుండా సరిచేస్తున్న మహిళా కానిస్టేబుల్



బోనమెత్తిన కాంగ్రెస్ సనత్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కోట నీలిమ

మహిళా పీజీ సెంటర్ ప్రారంభం

బేగంపేట, జూలై 13 (ఆంధ్రజ్యోతి): బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో బేగంపేటలో పీజీ సెంటర్‌ను యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఎల్‌వీకేరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు కేవలం విద్యకు సంబంధించిన బోధన అందించిన యూనివర్సిటీ నేటి నుంచి ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులకు వివిధ సంస్థల సహకారంతో ఉపాధి అవకాశాలపై శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఎస్‌ఎస్‌బీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్ని రీజినల్ సెంటర్స్‌లో లాగానే బేగంపేట మహిళా సెంటర్‌లో కూడా పీజీ సెంటర్‌ను ప్రారంభించడం సంతోషకరమన్నారు. కో-ఆర్డినేటర్ రామాచారి మాట్లాడుతూ 2025-26కు గాను బేగంపేట సెంటర్‌లో డిగ్రీ, పీజీ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, అదేవిధంగా ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు కూడా ఆగస్టు 13లోపు అడ్మిషన్ ఫీజు చెల్లించాలని సూచించారు.



మహిళా పీజీ సెంటర్ ప్రారంభోత్సవంలో రిజిస్ట్రార్ ఎల్‌వీకేరెడ్డి

బస్తీ బాటలో విద్యుత్ అధికారులు

● ప్రతీ బుధవారం ప్రత్యేక కార్యక్రమం ● సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వాట్సాప్ గ్రూపులు

హైదరాబాద్ సిటీ, జూలై 13 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలందించేందుకు దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ కాలనీ సంఘాలు, గేటెడ్ కమ్యూనిటీలతో పాటు బస్తీ ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాల నిర్వహణకు శ్రీకారం చుట్టింది. మెట్రో, రంగారెడ్డి, మేడ్చల్ పరిధిలోని పది సర్కిళ్లలో 65 లక్షల గృహవిద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వర్షాకాలంలో తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, కొన్ని ప్రాంతాల్లో సర్వీస్ వైర్ సమస్యల కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోతున్నట్టు దక్షిణ డిస్కం నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. ఈ సమస్యను అధిగమించేందుకు టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ ఆదేశాలతో ప్రతి బుధవారం డీఈ, ఏడీఈ, ఏఈ, లైన్‌మెన్లు, లైన్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది కాలనీల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నారు. విద్యుత్ మరమ్మతుల సమాచారం, ఇతర సమస్యల పరిష్కారానికి కాలనీ, అపార్ట్‌మెంట్ల కమ్యూనిటీలతో ప్రత్యేక వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేస్తూ కాలనీ సంఘాల ప్రతినిధులతో భాగస్వామ్యమవుతున్నారు. టీజీఎస్పీడీసీఎల్ అధికారులు, సిబ్బంది ఫోన్ నంబర్లతో ఏర్పాటు చేసిన స్టిక్కర్లను ఆవిష్కరిస్తున్నారు. ఇంటింటికీ ఈ స్టిక్కర్లు అందేలా అధికారులు చర్యలు చేపట్టారు. గచ్చిబౌలి, కొండాపూర్, చార్మినార్, హైదరాబాద్ సెంట్రల్, హబ్సిగూడతో గ్రేటర్‌పరిధిలోని అన్ని ప్రాంతాల్లో దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఆ ప్రాంతానికి సంబంధించిన విద్యుత్ అధికారుల మొబైల్ ఫోన్ నంబర్లతో కూడిన స్టిక్కర్లు ఏర్పాటు చేస్తుంది.



రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోషియేషన్ల సభ్యులతో అధికారులు, సిబ్బంది ఫోన్ నంబర్ల ప్రత్యేక స్టిక్కర్లను ఆవిష్కరిస్తున్న డీఈ రమేష్ చంద్ర (ఫైల్)

వినియోగదారులకు సత్వర సేవలే లక్ష్యం

విద్యుత్ డిమాండ్ రికార్డు స్థాయిలో పెరుగుతోంది. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కనుగుణంగా కొత్త సబ్‌స్టేషన్లు, విద్యుత్ లైన్ల వ్యవస్థను విస్తరించడంతో పాటు వినియోగదారులకు మెరుగైన సేవలందించే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. టీజీఎస్పీడీసీఎల్ యాప్ సేవలను విస్తరిస్తున్నాం. విద్యుత్ వినియోగదారులు కార్యాలయాలకు రాకుండానే నేరుగా అధికారులు, సిబ్బంది వారినే కలిసేలా కార్యక్రమాలు చేపడుతున్నాం.

\- ముషారఫ్ ఫరూఖీ, టీజీఎస్పీడీసీఎల్

రైలు ఢీకొని వ్యక్తి మృతి

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. బొల్లారంకు చెందిన బండ ఐలయ్య(40) బొల్లారం - మేడ్చల్ రైల్వేస్టేషన్ సమీపంలో రైలు పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తు రైలు ఢీకొని మృతి చెందాడు. మృతుడు ఐలయ్య జేబులో దొరికిన సెల్‌ఫోన్ నెంబరు ఆధారంగా కుటుంబ సభ్యులకు సమాచారం అందించామని, మృతుడికి చెవు వినబడదని కుటుంబ సభ్యులు తెలిపారని హెడ్‌కానిస్టేబుల్ చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురికి తీసుకెళ్లారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్టీసీ బస్సు ఢీ.. ముగ్గురికి గాయాలు

యూసుఫ్‌గూడ, జూలై 13 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సు ఢీకొని ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. కూకట్‌పల్లికి చెందిన ప్రవీణ్ కుమార్ కుటుంబంతో పంజాగుట్ట నుంచి కూకట్‌పల్లికి వెళ్తున్నాడు మార్గమధ్యలో అమీర్‌పేటకు రాగానే వెనక నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు(ఏపీ11 జెడ్ 7092) ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో కిందపడ్డారు. రత్నమాల తలకు, ప్రవీణ్ కుమార్, 9నెలల కుమారుడికి గాయాలయ్యాయి. బాధితుడి తమ్ముడు శశికాంత్ ఆర్టీసీ డ్రైవర్‌పై పోలీసులకు ఫిర్యాదు చేశాడు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్ర వాహనం మాయం

యూసుఫ్‌గూడ, జూలై 13 (ఆంధ్రజ్యోతి): మెట్రో పార్కింగ్‌లో ఉన్న ద్విచక్ర వాహనం మాయమైన సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రహ్మత్‌నగర్‌కు చెందిన ఎం.జయకృష్ణ షూటింగ్‌కు వెళ్తూ అమీర్‌పేట మెట్రో పార్కింగ్‌లో తన ద్విచక్ర వాహనాన్ని పార్క్ చేశాడు. షూటింగ్ అయిన అనంతరం వచ్చి చూడగా వాహనం లేదు. దీంతో ఆదివారం మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేశారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

పంజాగుట్ట,జూలై 13 (ఆంధ్రజ్యోతి): సమైక్య భారతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమాజిగూడ మ్యాక్స్ విజన్ కంటి ఆస్పత్రి సహకారంతో ఆదివారం తుమ్మలబస్తీలోని సమైక్య భవన్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐ రమణ ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది కంటి పరీక్షలు నిర్వహించారు. సర్వేంద్రియానం నయనం ప్రధానమని, ప్రతి ఒక్కరూ తమ కళ్లను జాగ్రత్తగా కాపాడుకోవాలని వైద్యులు సూచించారు. కార్యక్రమంలో ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.రాజేంద్ర కుమార్, అసోసియేషన్ అధ్యక్షుడు కె.నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సత్తార్, యాదగిరి, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.



కంటి పరీక్ష చేస్తున్న సిబ్బంది